

# చిన్నారి నేస్తాలు



## బాలల వినోద, విజ్ఞాన గేయాలు

లక్కోజు రాజా గణేష్
B.Sc.

# అవతరణ

ముట్టుకున్న ముడుచుకునే
ఆకుపచ్చ అత్తిపత్తి మొక్క
కదిలిస్తే కునుకు ఆకు!
అత్తిపత్తి సుతిమెత్తగ
దారుల ఒడ్డున సంచలన
స్ఫూర్తిని మూర్తీభవించును!

రహదారుల కిరువైపుల
లక్షల పాదాలు తాకుతు
పచ్చని ఒడలుపరుచుకున్న
మెత్తమెత్తని గడ్డిపరకలు
గాడిదలు మేసిన కోసిన
ఓడక చిగురెత్తి గెలుచు!



తెల్లతెల్లగ చలచల్లగ
ఒడలంతా పచ్చపచ్చగ
అడగకనే అందాల సిరుల
చిగుళ్ల ఉమ్మెత్తపూలు
గట్లసరస వరుసలుగా
రువ్వే నవ్వులు రవళించును!

చిట్టి చెంపల కెంపులు
అధర దరహాస పద్మాలు
నోట వరసలుగ ముత్యాలు
పసిడి పసిమి మిసిమి
నేటి బాలల తళతళలు
రేపటి భాగ్యాల అవతరణలు!!

తరలి తరచి చూచిన
తనలోని ప్రతి అణువున
ప్రకృతి సమున్నత దృష్టి!
మానవత మనిషిలో
మానసమున మాన్యత!
అదేకదా ధన్యత!

# చిన్నారుల నేస్తాలు

చెంగు చెంగున గంతులేసే లేళ్లు
పరుగు పరుగున తిరిగే కుందేళ్లు
నీటిలోలోన మసిలే తాబేళ్లు
పలు విన్యాసాలు చేసే కోతులు
స్వారీ చేయ రావా అనే గుర్రాలు
ఎడారి ఓడలు ఒంటెలు
పొడుగు మెడలున్న జిరాఫీలు
ముచ్చటైన మచ్చల కంచరగాడిదలు
ఘీంకరించే మదపుటేనుగులు
నల్లనల్లని అడవి దున్నలు
ఉరిమి ఉరిమి చూసే పెద్ద పులులు
హుంకరించు హుంకరించు సింహాలు
భయంకరాకారపు ఖడ్గ మృగాలు
కథల్లో కుయుక్తి చేయు నక్కలు
మా మామను పోలిన ఎలుగుబంట్లు
మా బావను మించిన చింపాంజీలు
మెలికలు తిరుగుతూ నాగుపాములూ
అమ్మమ్మో అనిపించే కొండచిలువలు
ఎర్రెర్రని ముక్కున రామచిలుకలూ
ఎంచక్కా ఆకట్టుకొనే గోరింకలూ
కొక్కొరొకో అనరిచే అడవి కోళ్లూ
జపం తపం చేసే తెల్లకొంగలు
పలు నృత్యాలు చేసే మయూరాలు
కువకువ మనే పావురాలు
రంగురంగుల పాలపిట్టలు
తెల్లగ చల్లగ మసిలే నీటి బాతులు
మా బాలలందరికీ జూ పార్కులో
నేస్తాలు! మా కిష్టమైన చుట్టాలు!!



# మా నాన్న

మా నాన్న చాలా మంచి నాన్న
ఆటలెన్నో ఆడిస్తూ పాడుతూ
భుజాలపైకి నన్నెక్కించుకొంటాడు
దాగుడుమూతలాటలో ఏ మూలో
దాక్కుంటాడు మా నాన్న
గుడికి తీసుకెళ్లి భక్తితో దణ్ణం
పెట్టించి తీసుకొస్తాడు మా నాన్న
బడికెళ్ళనంటూ మారాం చేస్తే
మొద్దు బుర్ర కథ చెప్తాడు మా నాన్న
బడి దగ్గరకి అతి జాగ్రత్తగా విడుచు
సినిమాలకు, షికార్లకు తీసుకెళ్లి
అన్నీ కొనిపెడుతూ ఆనందమిస్తాడు
దెబ్బ తగిలినపుడు తప్పంతా నేలదేనని
కొట్టి బొట్టు పెడతాడు మా నాన్నా
నానమ్మ, తాతా నాకు ముద్దులిస్తుంటేను
మురిసిపోతుంటాడు మా నాన్న
తప్పులు చేసినప్పుడు గుంజిళ్లు
తీయించి బుద్ధి చెపుతాడు మా నాన్న
మంచి నాన్న మా నాన్న నాకెంతో ఇష్టం
ఐస్‌క్రీం, చాక్లెట్ల కన్నా మిన్న
ఎంతెంతో తీయని మా నాన్న
ఇంట్లో తొలి గురువు మా అమ్మ
ఇంటి ప్రధానోపాధ్యాయుడు మా నాన్న!!



# దొంగాట

దొరికితే దొంగ
దొరక్కపోతే దొర
ఎక్కడి దొంగలు అక్కడే
గప్ చిప్ గప్ చిప్
గడబిడ గడబిడా
దొరికావా దొంగా



కళ్ళకు రుమాలు కట్టి
నెత్తిమీద జెల్ల కొట్టి
దొంగలందరు పారిపోండి
దొరక్కుండా దాక్కోండి
ఆటలోన అరటిపండు
దొరకు దోరదోరగా
తినిపిస్తూ జారుకోండి
వీపులై తట్టండి
పకపకా నవ్వండి
చకచకా గెంతండి
గట్టు చివర చిన్ని
గట్టు మీద చంటి
బొడపి నత్రజణో
నంగరిజోటికిపిలాటి
పాట పాడి కనిపించు
దొరకు దొరకక
పక్కకు తప్పుకో
మెత్త మెత్తగా వస్తూ
కట్టు రుమాల్ పైకి లేపి
దొర చూస్తున్నాడు చూడు
ఎక్కడి దొంగలు అక్కడే
గప్ చిప్! గప్ చిప్!!

# జన్మభూమికి అంకితం!

అన్ని దాన ధర్మములు
భక్తి ముక్తి మార్గములు
మా పురాణ పుణ్యగణనల
నిత్య పారాయణ గ్రంథములు!
శాంతి అహింసలు
సత్యం ధర్మం సహనం
మా జాతి నేతలు చెప్పిన
హితమగు సూక్తులు!
ఈశ్వర్ అల్లా జీసెస్
పేరు వేరు దేవుకొక్కడే
మానవత పెంచేదే మతము
మతసామరస్యం మా ధ్యేయం!
మా భారతదేశము
ఘనత గొన్న ధామము
దేశములన్నింటా ధన్యత
గొన్న భరతజాతి మాది!
తీయతేనియ తెలుగు పాపలం
తెలివి తెగువున్న బాలలం
ఆహా ఓహో అనిపించేలా
మేం జన్మభూమికే అంకితం!



# చాచా నెహ్రూకు జేజేలు

బాలలందరికి మిత్రుడు
బహుదేశ ప్రేమికుడు
శాంతి కాంతి కాముకుడు
మన చాచా నెహ్రూజీకి
పుట్టిన రోజు జేజేలు!
తలపై తెల్లని టోపి
గుండెపై ఎర్ర గులాబీ
విశ్వశాంతిని కోరి
తెల్లపావురం ఎగురవేసిన
మన చాచా నెహ్రూజీకి
పుట్టిన రోజు జోహార్లు!
గాంధీ సత్యాగ్రహ మార్గ
స్వాతంత్ర్య సాధనమును
సుగమనమున సాధించిన
జాతినేత నెహ్రూజీకి
పుట్టిన రోజు జేజేలు!
భారత జాతి కీర్తిని
ఆ సేతు హిమాచలం
సస్య శ్యామల సీమని
దేశ దేశ దిసదెసలా
చాటిన ప్రప్రథమ ప్రధాని
చాచా నెహ్రూజీకి భక్తితో
పుట్టిన రోజున దండాలు!!
మర్మమెరుగని కల్లలెరుగని
చూడచక్కని వాడు నెహ్రూజీ
మా బాలలందరికి ఆదర్శం!



**End of Preview.**

**Rest of the book can be read @**

[http://kinige.com/book/Chinnari+Nestalu](http://kinige.com/book/Chinnari+Nestalu)

* * *